# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................        విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................        తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. శ్రీలు పొంగిన జీవగడ్డ గేయాన్ని విని, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. ఈ గేయం దేని గురించి చెపుతుంది.
2. వేదాలు ఎన్ని? అవి ఏవి?
3. భారతదేశాన్ని పుణ్యభూమి అని ఎందుకు అన్నారు.

## II. కింది పేరా చదవండి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

“మహారాజా! నీ రాజ్యంలో ఎక్కడా ఆకలి దప్పికలు లేకుండా చూడు. సత్రాలు, చావడులు కట్టించు. చెరువులు తవ్వించు. అడిగిన వాళ్ళకు లేదనకుండా అన్నం పెట్టు. ఏదానమైనా అన్నదానంతో సరికాదని గుర్తించు. ఎవరి శక్తికి తగినట్లుగా వాళ్ళు అన్నదానం చేసేలా నీ ప్రజల్ని ప్రోత్సహించు. రాజుల సొమ్ము బీదసాదలకు, బడుగు జీవులకు అన్నార్తులకు, అనాథలకు, అవిటి వారికి ఆదరవు కావాలి, అక్కరకు రావాలి. అదే ముక్తికి మార్గం” అని వశిష్ఠుడు శ్వేతరాజుకు చెప్పాడు.

1. పేరాలోని మాటలు ఎవరితో ఎవరు అన్నారు?
2. రాజులు చేయాల్సిన పని ఏమి?
3. పై పేరాకు తగిన శీర్షికను సూచించండి.

## III కింది ప్రశ్నలకు ఆలోచించి సమాధానాలు రాయండి.

1. ఎవరైనా యుద్ధాలు ఎందుకు చేస్తారు? యుద్ధాల వల్ల లాభమా? నష్టమా? ఎందువల్ల?
2. ముంగిస దేహం పూర్తిగా బంగారంగా మారాలంటే ఏం జరగాలి?
3. శ్రీలు పొంగిన జీవగడ్డ పాఠ్య సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

## IV కింది వాక్యాలలో అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

అ. కింది వాక్యంలో ఒకే అర్థాన్ని తెలిపే పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి, రాయండి.

1. విపినాలలో క్రూర జంతువు ఉంటాయి. అరణ్యాలలో మునులు తపస్సు చేస్తుంటారు.
2. ఈ వసుధ పై ఎన్నో నదులు ప్రవహిస్తున్నాయి. ఈ ధరణి పై ఎత్తైన పర్వతాలు ఉన్నాయి.

ఆ. కింది వాక్యాన్ని చదివి, వ్యతిరేకార్థ మిచ్చే వాక్యంగా మార్చి రాయండి.

1. ఆ చెట్టు కొమ్మలు <u>చాలా పెద్దవి.</u>

ఇ. కింది పదానికి అర్థం రాసి, దాని ఆధారంగా సొంత వాక్యం రాయండి.

1. భాగ్యసీమ :

## V "అతిథిదేవోభవ" అన్న శీర్షికతో చిన్న కథ రాయండి.

## VI. దేశగౌరవాన్ని నిలబెట్టడానికి మనం ఏమేమి చేయాలో చెప్పండి.

## VII. కింది వాటికి సమాధానం రాయండి.

1. సోమన + అద్రి (కలిపి రాయండి) =
2. సెలవిచ్చి (ఈ పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి) =
3. భారత అనే పేరు గల దేశం. (ఈ విగ్ర వాక్యాన్ని సమాస పదంగా రాయండి). =